తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
బుధవారం
17 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :

### శివన్న గూడెం రిజర్వాయర్ డిస్టిబ్యూటరీ నెట్వర్క్ పై సర్వే చేసి

# డిపిఆర్ సిద్ధం చేయండి

- చౌటుప్పల్ మండల సాగునీటి కోసం చిన్న మూసి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వెంటనే మొదలు పెట్టాలి
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**మర్రిగూడ, సెప్టెంబర్ 16 (జనంసాక్షి)** మునుగోడు నియోజకవర్గం లోని మర్రిగూడ మండలం శివన్నగూడ రిజర్వాయర్ పనులపై సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు, రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులతో హైదరాబాదులోని తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ... శివన్న గూడెం రిజర్వాయర్ పనులు 80 శాతం పూర్తయినప్పటికీ రిజర్వాయర్ కింద డిస్టిబ్యూషన్ నెట్వర్కు పనులు మొదలుకాలేదని వెంటనే రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. శివన్న గూడెం రిజర్వాయర్ ని నిర్మిస్తున్నప్పటికీ ఆ రిజర్వాయర్ లోకి ఎక్కడినుండి నీటిని తరలించాలని ఆలోచన గత ప్రభుత్వం చేయలేదని గుర్తు చేశారు...
తాను చొరవ తీసుకొని సంబంధిత మంత్రి, నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారుల తో చర్చించి మహబూబ్నగర్ జిల్లాలోని ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడ రిజర్వాయర్ కు నీటిని తరలించేలా 1800 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు తీసుకొచ్చామన్నారు. ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడెం రిజర్వాయర్కు నీటిని తరలించే పాయింట్ వద్ద ఎఫ్ ఎస్ ఎల్ ( పూర్తి సరఫరా స్థాయి) 437.375 గా నిర్ధారించగా.. అక్కడి ఇంజనీర్లు దానిని 440 ఎఫ్ ఎస్ ఎల్ గా ఉండాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. ఎట్టి పరిస్థితుల్లో 440 ఎఫ్ ఎస్ ఎల్ కి ఒప్పుకునేది లేదని, నిర్ణయించిన 437 ఎఫ్ఎస్ఎల్ నుండే నీటిని తరలించేలా చర్యలు తీసుకువాలని అధికారులను ఆదేశించారు. మిగతా 2లో



## భువనగిరి పట్టణంలో అన్ని చౌరస్తాలను సుందరీకరంగా తీర్చిదిద్దుతాం

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి అభివృద్ధి పై అధికారులతో సమీక్ష నిర్వహించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భువనగిరి సెప్టెంబర్16(జనంసాక్షి):** భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు , ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి , మున్సిపల్ కమీషనర్ , నేషనల్ హైవే డిఈ, ఏఈ, ఇతర అధికారులు పాల్గోన్నారు. మిగతా 2లో

## జేయుహెచ్ జిల్లా అధ్యక్షుడిగా సయీద్ అహ్మద్ ఖాస్మి ఏకగ్రీవం



7లో

### పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులలో

# అలసత్వం వహించవద్దు

**నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**తిరుమలగిరి (సాగర్) పోలీస్ స్టేషన్ లో వార్షిక తనిఖీ చేసిన ఎస్పీ**



**తిరుమలగిరి (సాగర్) సెప్టెంబరు 16( జనంసాక్షి):** పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదుల్లో అరసత్వం వహించవద్దని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆయన వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించి, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పనితీరు, భౌగోళిక స్థితిగతులు పై ఎస్సైని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ క్రైమ్ రికార్డ్స్, జనరల్ రికార్డులను పరిశీలించి,అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తీర్చాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. బ్లూ కోల్ట్, పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ, సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యల

## ప్రజల భద్రత కోసమే మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం

- ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ స్టిక్కర్
- మహిళలకు విద్యార్థినీలకు వృద్ధులకు మరింత భద్రత
- 400 మంది ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఉచితంగా అందించిన ఆర్టిఏ,పోలీస్ శాఖ
- యువత విద్యార్థులు సైబర్ వారియర్స్ గా, డ్రగ్స్ నిర్మూలన అంబాసిడర్ గా ఉండాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రజల రక్షణ, మహిళల విద్యార్థినీల రక్షణ, ప్రయాణ సమయంలో మెరుగైన భద్రత కల్పించడంలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మై ఆటో ఇస్ సేఫ్ అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఉన్న అన్ని ఆటోలకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ సర్టిఫైడ్ కాపీని అందించడం జరుగుతుందని,ఇది ప్రతి ఆటోకు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ కె.నరసింహ తెలిపారు. ఆటోవాలా వెసులుబాటులో భాగంగా 400 మంది డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సు అందించినట్లు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో రవి మహల్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమంలో భాగంగా ఆటో కు క్యూఆర్ కోడ్ ఇవ్వడం, డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని, దీనిలో భాగంగానే అత్యంత రక్షణ వలయమైన మిగతా 2లో



# క్యాన్సర్ బాధిత స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేత

**సరస్వతీ విద్యానిలయం 1985-86 పూర్వ విద్యార్థుల దాతృత్వం**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని సరస్వతి విద్యా నిలయం 1985 -86 బ్యాచ్ పూర్వ విద్యార్థులు క్యాన్సర్ తో బాధపడుతున్న మిత్రుడికి అండగా నిలిచారు. 40 సంవత్సరాల తర్వాత ఇటీవల కలుసుకున్న ఆనాటి పూర్వ విద్యార్థులంతా ఆనందంగా ఆడి పాడి ఉత్సాహంగా గడిపారు. అంతలోనే తమ స్నేహితుడు బోనగిరి శ్రీనివాస్ కష్టాల్లో ఉన్నాడని క్యాన్సర్ తో సంవత్సర కాలంగా బాధపడుతున్నాడని తెలుసుకున్నారు. విషయం వారి దృష్టికి వచ్చిన మూడు రోజుల్లోనే ఇండియాతో పాటు అమెరికాలో స్థిరపడిన స్నేహితులంతా కలసి బాధిత స్నేహితుడికి అండగా నిలిచేందుకు ఐదు లక్షల పదకొండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ దాతృత్వం చాటుకున్నారు. స్నేహితుని కలసి పరామర్శించి ఆర్థిక సహాయం అందించి త్వరగా కోలుకోవాలని, ఇంకా తమ వంతు సహాయం ఏదైనా చేస్తామని ధైర్యం చెప్పి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు జి.రమేష్, ఏ.అంజు, ఏ.కృపాకర్, జి.కేశవ్, కె.సురేందర్ రెడ్డి, వి.భరద్వాజ్, ఎన్ పీపీ సురేష్, పి.శ్రీనివాస్, ప్రకాష్,శ్రీనివాస్, రమేష్, వీరస్వామి,శ్రీనివాస్,రఘు, రామకృష్ణ,శ్యామ్ ప్రసాద్, రవిచంద్ర,సురేష్ రెడ్డి, రాజశేఖర్, ఎం.అనిత, కె. నివేదిత, వి.పద్మ, జి.సవిత, రమాదేవి, కవిత, శ్రీలత, శోభ, సుచరిత. శుభ, ఎన్నారై మిత్రులు రమేష్, జగన్, శ్రీనివాస్,వెంకటరమణారెడ్డి, శ్రీకాంత్, సునీత ఉన్నారు.

# శివన్న గూడెం రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయండి



అవసరమైతే ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు.. నియోజకవర్గం లోని నారాయణపూర్ చౌటుప్పల్ మండలం ప్రజల తాగునీటితో అవసరాలతో పాటు మల్కాపురంలో తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ ఏర్పాటుచేసిన పారిశ్రామిక పార్కు కూడా తాగునీటిని అందించేలా శాశ్వత పరిష్కారం కోసం ఇప్పటికే శివన్న గూడెం రిజర్వాయర్ నుండి తాగునీరు అందించడానికి సుమారు 1200 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేశారు.. ఆ పనుల పురోగతిపై చర్చించారు..వర్షాకాలంలో మూసీ నదిలోకి వృధాగా వెళుతున్న జలాలను ఒడిసిపట్టి వాటిని చౌటుప్పల్ మండల సాగునీటి అవసరాల కోసం వాడుకోవడానికి చిన్న మూసి నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల కోసం సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. చిన్న మూసి వాగు నుండి మూసి నదిలోకి వృధాగా వెళ్తున్న వర్షపు నీరును లిఫ్ట్ చేసినట్లయితే చౌటుప్పల్ మండలం లోని కొన్ని గ్రామాలు సస్యశ్యామలమయ్యే అవకాశం ఉందని రిటైర్డ్ ఇంజనీర్లు ఫోరం సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి పనులు మొదలు పెట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మాల్ ఎస్ ఈ. శ్రీనివాసరెడ్డి, మర్రిగూడెం ఈ ఈ రాములు, చండూరు డి ఈ కాశీం లతో పాటు తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి, సత్తిరెడ్డి ఇంద్రసేనారెడ్డి లు పాల్గొన్నారు...



హైదరాబాద్ లోని నార్సింగ్ లో ఈ నెల 19 నుంచి 21 వరకు జరిగే ఫోటో ఎక్స్ ఫో విజయవంతం చేయాలని ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఫోటో ఎక్స్ ఫో ఫోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్ అసోసియుషన్ రాష్ట్ర కార్యదర్శి సముదం జయరాం, జిల్లా కోశాధికారి మేదరి బాస్కర్, జిల్లా కుటుంబ భరసా ఇంచార్జీ నక్క జానయ్య, మండల గౌరవ అధ్యక్షుడు సయ్యద్ పాష, మండల అధ్యక్షుడు గంధం సురేష్, ప్రధాన కార్యదర్శి చిరంబాబు, గ్యార యాదగిరి, సందీప్ కుమార్, రమేష్, వెంకట్, మురళీ, దీప్లా, షేక్ పాష, రామకృష్ణ, శ్రీను, మహేష్, కేశవరెడ్డి, నవకాంత్, జాని పాల్గోన్నారు.

**జనంసాక్షి ,కొండమల్లేపల్లి.**



# ప్రత్తిలో రసం పీల్చు పురుగుల నివారణ

**ఎర్రనల్లి ఉధృతిని పై అవగాహన**

**మర్రిగూడ, సెప్టెంబర్ 16(జనం సాక్షి)**
ప్రత్తి లో రసం పీల్చు పురుగుల నివారణ మరియు ఎర్రనల్లి ఉధృతిని పై రైతులకు మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు వేణుగోపాల్ అవగాహన కల్పించారు. మంగళవారం మర్రిగూడ మండలంలో శివన్నగూడ గ్రామంలో పత్తి పంట పొలాలను సందర్శించి రసం పీల్చు పురుగుల మరియు ఎర్రనల్లి ఉధృతిని రైతులకు అవగాహన కల్పించారు. నివారణ చర్యలను వివరించారు. పత్తి లో తామర మరియు ఎర్రవల్లి వంటి రసం పీల్చే పురుగు ఆశించినవని తెలియజేసినారు. ఫిప్రొనిల్ ం అసిటామిక్లోప్రిడ్ 400g లేదా డిఫెంతియురాన్ 400ml+ లేదాక్లోర్‌ఫెనాపైర్ 300ml+ అజాక్సీస్ట్రోబిన్ 200ml+ వేపనూనె 1500 పిపిఎమ్ ం (టీ–స్టేన్)ఒక లీటర్ చొప్పున నీటిలో కలిపి ఒక ఎకరా పత్తి పంటపై పిచికారీ చేయాలని సూచించారు. వీరి వెంట మండల వ్యవసాయ అధికారి సహస్ మరియు రైతులు పాల్గొన్నారు.



# గురువులకు వందనం..!

**మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం**

**పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 16(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలంలో విద్యార్థులకు విద్యా స్థాయిని పెంపొందించడంలో ఉత్తమ కృషి చేసిన ఉపాధ్యాయులకు పి.ఏ.పల్లి,గుడిపల్లి మండల విద్యాధికారులు వెంకటయ్య,శ్రీనయ్య లు మరియు తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులను భవిష్యత్తులో మంచిగా తీర్చిదిద్దడానికి తమ వంతుగా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి పట్టణంలో అన్ని చౌరస్తాలను సుందరీకరంగా తీర్చిదిద్దుతాం

**ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి అభివృద్ధి పై అధికారులతో సమీక్ష నిర్వహించిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

జగదేవ్ పూర్ రోడ్డుపై జరుగుతున్న ప్రమాధాలపై గత వారం రోజుల క్రితం అధికారులతో మాట్లాడి ఆ రోడ్డుపై ఒక నివేదిక ఇయ్యాలని ఎమ్మెల్యే కోరారు. ఆ నివేదిక ఎమ్మెల్యేకి ఈ రోజు అధికారులు ఇవ్వడం జరిగింది.. మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నుంచి గజ్వేల్ వెళ్లే జాతీయ రహదారి 70 కిలోమీటర్లు వరకు రోడ్డు మరమ్మత్తు పనులకు 7 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. భువనగిరి పట్టణంలోని జగదేవ్ పూర్ బ్రిడ్జి మరమ్మతులకు 76 లక్షల రూపాయల మంజూరు అయ్యాయి త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలియజేసారు. భువనగిరి పట్టణంలో అన్ని చౌరస్థాల సుందరీకరంగా తీర్చిదిద్దుతమని తెలిపారు. భువనగిరి పుర ప్రముఖులు వివిధ పార్టీ నాయకులతో సమావేశమై ప్రతి ఒక్క సమస్యపై చర్చించి భువనగిరిని అన్ని విధాల అభివృద్ధి చేస్తాం అని తెలియజేసారు.

# ప్రజల భద్రత కోసమే మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం




మై ఆటో ఇస్ సేఫ్ అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ ను అందించామని తెలిపారు. దీని ద్వారా ఎవరైనా ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు అనుకోని ఇబ్బందులకు గురైనట్లయితే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ యొక్క స్థితిగతులను, ఎక్కడ ఉన్నారనే సమాచారాన్ని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు పోలీసు వారికి తెలియజేసే అవకాశం ఉందన్నారు. దీని ద్వారా మరింత భద్రంగా ఉంటారని తెలిపారు. క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి ఎమర్జెన్సీ బటన్ నొక్కినట్లయితే క్యూఆర్ కోడ్ ప్రొవైడర్ ద్వారా సంబంధిత పోలీసు వారికి సమాచారం చేరి పోలీస్ వారు రక్షణ కల్పిస్తారని అన్నారు. మహిళలకు విద్యార్థినిలకు, బాలికలకు, వృద్ధులకు, పిల్లలకు చాలా ఉపయోగకరమైనదిగా, రక్షణగా ఉంటుందని అన్నారు. ప్రయాణికులను చేరవేసే సమయంలో ఆటో డ్రైవర్లు బాధ్యతగా ఉండాలని, వారిని సురక్షితంగా గమ్యానికి చేర్చాలని కోరారు. ఆటోలు నడుపుతున్న వారిలో విద్యావంతులు, గ్రాడ్యుయేట్స్ ఉన్నారని సమాజాన్ని చైతన్యపరచడంలో మీ వంతుగా కృషి చేయాలని అన్నారు. ఎవరైనా అనుమానితులు, పాత నేరస్తులు, గంజాయి రవాణా చేసేవారు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు తారసపడినట్లయితే వెంటనే సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇచ్చి బాధ్యతగా ఉండాలని అన్నారు. నేరాల నివారణలో కృషి చేయాలని, పొలిసుతో భాగస్వామ్యం కావాలని కోరారు. విద్యార్థులు యువత మాదకద్రవ్యాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నా రవాణా చేస్తున్న వినియోగిస్తున్న అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు. విద్యార్థులు యువత సైబర్ వారియర్స్ గా పని చేయాలని,డ్రగ్స్ నివారణ అంబాసిడర్స్ గా పని చేయాలన్నారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదని, సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమంలో భాగంగా సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, టౌన్ సీఐ వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం చాలా ఉపయోగకరమైనదని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇన్చార్జి ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, పట్టణ సీఐ వెంకటయ్య, మై ఆటో ఇస్ సేఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, సిబ్బంది, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



కస్తూరి ఫౌండేషన్ సౌజన్యంతో

## దామెర భీమనపల్లి విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జి ఐడి కార్డ్స్ పంపిణీ

మర్రిగూడ, సెప్టెంబర్ 16( జనం సాక్షి)
మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుచున్న 88 మంది విద్యార్థులందరికీ సుమారు 15 వేల రూపాయలు ఖరీదు గల టై,బెల్ట్,ఐడి కార్డ్స్, బ్యాడ్జిస్ లను కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ చరణ్ కస్తూరి సౌజన్యంతో మంగళవారం ఫౌండేషన్ సభ్యులు కార్తీక్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మల్లమ్మ, ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు కార్తీక్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి తమలక్ష్యాలపై దృష్టి సారించి తల్లిదండ్రులు ఆశలను నెరవేర్చాలని కోరారు. ఈ సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ సభ్యులు కార్తీక్ గౌడ్ పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వై. మంజులత, కొండ శ్రీనివాస్, సభావత్ వెంకట్ కుమార్, మీనా మరియు విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా శంకర్, అంబల రమేష్, సంధ్య, లింగయ్య, ప్రకాష్, భూజాత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు



**చిలుకూరు,సెప్టెంబర్ 16(జనంసాక్షి):** మండల కేంద్రంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ దొడ్డ నర్సయ్య విగ్రహానికి సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పూలమాల వేశారు. అనంతరం సి.పి.ఐ జెండాను మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఈ సాయుధ పోరాట చరిత్ర ఒక గొప్ప ఘట్టమని, భూమి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ మండల సహాయ కార్యదర్శులు సాహెబ్ అలీ, కే వెంకటయ్య, చేపూరి కొండలు, పిల్లుట్ల కనకయ్య, రెమిడాల రాజు, చిలువేరు ఆంజనేయులు, కందుకూరి శ్రీను, అనంతుల రాము, బాలెబోయిన రాంబాబు, దొడ్డ రమేష్, కట్టేకోల నాగేశ్వరరావు, మొక్క లక్ష్మీనారాయణ, వడ్డేపల్లి కోటేష్, మండవ వెంకటి, దొడ్డ నాగేశ్వరరావు, సుల్తాని వెంకటేశ్వర్లు, కస్తూరి సైదులు, సి.పి.ఐ పార్టీ కార్యకర్తలు, నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

## కారు ఢీకొని మహిళ మృతి



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** కారు ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామ శివారులో జరిగింది. ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపిన వివరాల ప్రకారం పి.ఏ పల్లి గ్రామానికి చెందిన సంకు లింగారెడ్డి, తన అక్క పాశం విజయ పాశంవారి గూడెం గ్రామం. అక్క తమ్ముడు ఇద్దరు కలిసి టీవీఎస్ ఎక్సెల్ పై పీఏ పల్లి నుండి కొండమల్లేపల్లికి వస్తుండగా చిన్న అడిశర్లపల్లి గ్రామ శివారులోని దాబా వద్ద అదే రూట్ లో సాగర్ నుండి హైదరాబాద్ వెళుతున్న కారు అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ముందు వెళుతున్న టీవీఎస్ ఎక్సెల్ కు వెనుక నుండి బలంగా ఢీకొట్టగా ఎక్సెల్ పై వెళ్తున్న ఇద్దరికీ తలకు కాళ్లకు చేతులకు బలమైన గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ పాశం విజయ (52) భర్త జైపాల్ రెడ్డి మృతి చెందింది. సంకు లింగారెడ్డి చికిత్స పొందుతున్నాడు. మృతురాలు బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## పోషణ్ భీ పడాయీ భీ" పై అంగన్వాడీలకు శిక్షణ తరగతులు

**మర్రిగూడ, సెప్టెంబర్ 16( జనం సాక్షి )**
పోషణ్ బి.. పడాయి బి కార్యక్రమం పై మర్రిగూడ ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మర్రిగూడ, నాంపల్లి మండలాల అంగన్వాడీ టీచర్లకు చింతపల్లి ప్రాజెక్టు అధికారి సక్కుబాయి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని రెండవ రోజు కూడా నిర్వహించారు , ఈ శిక్షణ తరగతులలో 0.6 సంవత్సరాల లోపు పిల్లల్లో జరిగే అభివృద్ధి, బాల్య సంరక్షణ మరియు విద్య ( ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ ) పిల్లల పోషణతో పాటు వారి విద్య, శారీరక, మానసిక అంశాలపై ప్రొజెక్టర్ మరియు పి పి టి వీడియోలతో అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు యశోద, పార్వతి, శ్రీలత, శ్రీనివాస్ మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన తహసీల్దార్ శ్రీనివాస్..

**గుర్రంపోడు:సెప్టెంబర్ 16(జనంసాక్షి )**
గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మంగళవారం తహసీల్దార్ పీ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పరిశీలించి భోజనం చేశారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని,పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి డి విజయశ్రీ,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులలో అలసత్వం వహించవద్దు

పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని ,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు .అసాంఘిక కార్యకలాపాలైన గంజాయి, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా, జూదం లాంటి వాటిపై ఉక్కు పాదం మోపాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందితులుగా ఉన్న వారిపై నిఘా ఉంచాలన్నారు .స్టేషన్ పరిధిలో సీసీటీవీ ల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు .సైబర్ క్రైమ్, డయల్ 100 ల వినియోగంపై విద్యార్థులు ,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ,సాగర్ సిఐ శ్రీను నాయక్ ,తిరుమలగిరి ఎస్సై వీరశేఖర్ ,స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## రైతాంగానికి సరిపడా యూరియాను వెంటనే సరఫరా చేయాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
రైతాంగానికి సరిపడా యూరియాను అందించాలని, బ్లాక్ మార్కెట్ లో యూరియా దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ జూన్ లో రావాల్సినటువంటి యూరియాను నేటి వరకు కూడా కేంద్ర ప్రభుత్వం పంపించకపోవడం తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వపు తీరు అర్థమవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై యూరియా కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎలాంటి ఒత్తిడి తేవడం లేదన్నారు. రైతాంగం అప్పులు చేసి కాపాడుకున్న పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులను సరఫరా చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కొంతమంది దళారీలు యూరియాను బ్లాక్ మార్కెట్ లో విక్రయిస్తున్నారని, బ్లాక్ మార్కెట్ ను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. బ్లాక్ మార్కెట్ లో యూరియా అమ్ముతున్న వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర వ్యవసాయ విధానాన్ని అమలు చేస్తూ, రైతాంగానికి సరిపడా యూరియాతో పాటుగా అన్ని రకాల ఎరువులను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎరువులు సరఫరా చేయకుండా ఇలాగే నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తే తమ పార్టీ ఆధ్వర్యంలో అన్ని రకాల ప్రజాసంఘాలను ఐక్యం చేసి ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పేర్ల నాగయ్య, హుజూర్ నగర్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య, సహాయ కార్యదర్శి చెరుకు ఎల్లయ్య,టియుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, సహాయ కార్యదర్శి గోగుల వీరబాబు,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ, జయమ్మ, రేష్మ, పావని, లక్ష్మి, అంజయ్య, మోహన్,కల్పన,రేణుక,రజాక్ తదితరులు పాల్గొన్నారు.



## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**సూర్యాపేట (జనంసాక్షి):**
అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం కల్నల్ సంతోష్ బాబు జ్ఞాపకార్థం ఆయన సతీమణి జాయింట్ కలెక్టర్ సంతోషి శ్రీభానుపురి సేవా బృందం ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్నల్ సంతోష్ బాబు మరణం దేశానికి తీరని లోటని అన్నారు. ఈ మహాలయ పక్షముల సందర్భంగా కల్నల్ సంతోష్ బాబుని స్మరిస్తూ కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శ్రీభానుపురి సేవా బృందం నిర్వాహకుడు శ్రీరంగం రామును అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ ముక్రం, పబ్లిక్ క్లబ్ డైరెక్టర్ రాచకొండ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల సత్యనారాయణ, వాసవి క్లబ్ సీనియర్ సభ్యులు కలకోట లక్ష్మయ్య, బిక్కుమల్ల కృష్ణ, చల్లా లక్ష్మయ్య, మంచాల శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలు సందర్శించిన పలు శాఖల అధికారులు

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోత పట్టి నగర్, సారపాక, శ్రీరాంపురం ఎస్టి కాలనీ గ్రామపంచాయతీల లో గిరిజన ఆదివాసీ గ్రామాలు చింతకుంట, శ్రీరాంపురం, ఎస్టీ కాలనీ గ్రామల ప్రజలకు కావలసిన మౌలిక వసతులు కోసం భద్రాచలం ఐటిడిఏ పిఓ ఆదేశాల మేరకు కొన్ని శాఖల అధికారులు గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సభ్యులు అధికారుల సమక్షంలో ప్రధానంగా పలు ప్రతిపాదనలు ఐటీడీఏ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఆ గ్రామాల ప్రజలు పైన తెలిపిన పనులు మంజూరు చేసి గిరిజనుల గ్రామాలు అభివృద్ధికి మంచినీటి వసతి, రోడ్డు మార్గము, విద్య, వైద్యము, అంగన్వాడీ, మినీ ఆరోగ్య కేంద్రం, కొన్ని మౌలిక వసతులు మంజూరుకు గ్రామ స్తులు ప్రతిపాదనలు చేశారు. ఈ ప్రతిపాదనలు అన్ని ఐటీడీఏ పిఓ కి రిపోర్టు వ్రాసి పంపుతా మని గ్రామ ప్రజలకు అధికారులు తెలిపారు. ఆ గ్రామాల ప్రజలు మాట్లాడుతూ ఐటీడీఏ కూతవేటు దూరంలో ఉన్నా గోదావరి నది నీళు ఇస్తారని రోడ్డు, కరెంటు, అంగనవాడి స్కూలు, ప్రాథమిక పాఠశాల, మౌలిక వసతులు కల్పిస్తారని ఆశతో ఎదురుచూస్తున్నామని, ఐటీడీఏ అధికారి, అధికార పార్టీ నాయకులకు పలు విధాల చింతకుంట శ్రీరాంపురం ఎస్టీ కాలనీ గ్రామాల గిరిజనులు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఇంతవరకు నెరవేర్చలేదని అధికారులు ఎదుట వాపోయారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అధికారి టి మధుకర్, డి వై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏ ఈ ప్రసాద్, మోతే పట్టి నగర్ అంగన్వాడి టీచర్ అరుణ, పలు శాఖల అధికారులుగిరిజనగ్రామాలప్రజలు పాల్గొన్నారు.



## సేవా పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : పారెల్లి మహేష్



**చిలుకూరు,సెప్టెంబర్ 16(జనంసాక్షి):**
భారత ప్రధాని నరేంద్ర మోడీ సెప్టెంబర్ 17న తన 75వ పుట్టినరోజు సందర్భంగా భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా సేవా పక్వాడ పేరుతో మండల వ్యాప్తంగా సేవా కార్యక్రమాలను మండల పార్టీ అధ్యక్షులు పారెల్లి మహేష్ అధ్యక్షతన నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. ఈ సంధర్భంగా పారెల్లి మహేష్ విలేకర్లతో మాట్లాడుతూ బి.జె.పి కేంద్ర,రాష్ట్ర పార్టీల సూచనల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి ఆదేశాల మేరకు సేవా పక్వడ కార్యక్రమంలో భాగంగా నేడు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మండల కేంద్రంలో 9 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరణ, ప్రధానమంత్రి గారి పుట్టినరోజు వేడుకలు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, శుభ్రత కార్యక్రమాలు, యువత కోసం రన్ ఫిట్నెస్ పేరుతో మారథాన్ ర్యాలీలు, పర్యావరణ పరిరక్షణ, అమ్మ పేరుతో ఒక మొక్క అంటూ చెట్లు నాటడం, ప్రదర్శనలు, పోటీలు, స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం, ప్రభుత్వ పథకాల పై అవగాహన కార్యక్రమాలను, ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. సేవే మన ధర్మం అనే నినాదంతో బిజెపి దేశవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని తీసుకెళ్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమానికి చిలుకూరు మండల సేవా పక్వడ కార్యక్రమం ఇంచార్జ్ చిలుకూరి శ్రీనివాస్ జిల్లా పార్టీ నాయకులు ముఖ్యఅతిథిగా వస్తున్నారని ఇట్టి కార్యక్రమంలొ బీజేపీ నాయకులు, సానుభూతి పరులు, మరియు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, హిందూ సంస్థ సంఘాలు, మరియు ప్రధాని నరేంద్రమోడీ గారి అభిమానులు, అందరు, పాల్గొని విజయవంతం చేయాలి అని కొరారు.

# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించాలి..

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆయుధగోని యాదయ్య గౌడ్ డిమాండ్..**

**కనగల్లు, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):**
తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచితంగా పోరాడిన పోరాట యోధుల ఆశయాలను నెరవేర్చే విధంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను జరపాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆయుధగోని యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన నియంత్రిత పోకడలతో కూటిల రాజకీయాలు అవలంబిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని అధికారులకు సర్కులర్ జారీ చేయడం విడ్డూరంగా ఉందని దీన్ని టిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. సాయుధ పోరాట యోధుల ఆనవాలు లేకుండా చేయాలని దుర్బుద్ధితోనే ఇలాంటి దుచ్చెర్యలకు పాల్పడుతుందని తెలియజేశారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని టిఆర్ఎస్ పార్టీ బహిష్కరిస్తుందని తెలిపారు.



# ఘనంగా హిందీ భాషా దినోత్సవం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు నర్సయ్య మాట్లాడుతూ హిందీ దేశ భాష అని, మన రాజ భాష అని అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో దేశ ప్రజల అందరినీ ఐక్యం చేయడంలో హిందీ భాష ప్రముఖ పాత్ర వహించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హిందీ ఉపాధ్యాయులు, హిందీ బాషా అభివృద్ధికి విశేష కృషి చేసిన తార సాహెబ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, జిల్లా హిందీ రిసోర్స్ పర్సన్లు జి.సత్యనారయణ, ఆనంద భాస్కర్, నామ నాగయ్య, ఉపాధ్యాయులు ఉషారాణి, సుభద్ర , ప్రేమ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా

# టీఎస్యూటిఎఫ్ సభ్యత్వ సేకరణ




**మునగాల, సెప్టెంబర్ 16(జనంసాక్షి):**
మండలంలో టీఎస్యూటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల, మోడల్ స్కూల్, జెడ్పిహెచ్ఎస్, గణపవరం జడ్పీహెచ్ఎస్ కొక్కిరేణి ఎంపీపీఎస్, కొక్కిరేణి జెడ్పిహెచ్ఎస్, నారాయణగూడెం జడ్పీహెచ్ఎస్, బరాఖత్ గూడెం జడ్పిహెచ్ఎస్, ముకుందాపురం జడ్పీహెచ్ఎస్, ఆకుపాముల పాఠశాలలో టీఎస్యూటిఎఫ్ సభ్యత్వ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శి పాండురంగాచారి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విక్రమ్ రెడ్డి, హుస్సేన్, అదేవిధంగా కార్యకర్తలు తొగరు ప్రవీణ్, లక్ష్మణాచారి, రామకృష్ణ నాయక్, సాంబశివరావులు పాల్గొన్నారు.



# చిలుకూరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**చిలుకూరు,సెప్టెంబర్ 16(జనంసాక్షి):**
మండలం కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని మండల విద్యా అధికారి మాది గురవయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్.ఆర్.వో ధ్రువకుమార్, ఎం.పి.డి.ఓ గిరిబాబు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా, స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ టి.ఏ జనార్దన్ రావు, టి.ఎల్.ఎన్.స్వామి ఫిజికల్ సైన్స్, ఎ.శాంసన్ ఇంగ్లీష్ , స్కూల్ అసిస్టెంట్ తెలుగు డాక్టర్ పి.సజ్జన కుమారి, యల్.ఎఫ్.యల్.హెచ్.యమ్ ఏ. భవాని, యల్.ఎఫ్.యల్.హెచ్.యమ్ ఆర్.రామ నర్సయ్య, ఎస్.జి.టి కే. రామాంజనేయులు, ఎస్.జి.టి వి.పుల్లారావు, ఎస్.జి.టి జి.శైలజ, ఎస్.జి.టి వి.శ్యాంసుందర్ లను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్. ఎం కరుణాకర్ రెడ్డి వివిధ పాఠశాలలకు చెందినటువంటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు**

**మునుగోడు సెప్టెంబర్ 16(జనం సాక్షి):**
మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు.మునుగోడు మండల కేంద్రం 2వ వార్డ్ గాంధీనగర్ కాలనీకి చెందిన మెట్టు మారమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారనే విషయం తెలుసుకునీ ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులర్పించి మృతురాలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యరసాని సైదులు,యరసాని యాదయ్య,యాట గౌరయ్య,మెట్టు స్వామి,తదితరులు పాల్గొన్నారు.



# ఆశ్రమ పాఠశాలలడైలీ వేజ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

## టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్



**టేకులపల్లి, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాలల్లో గత 30 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు సేవలు అందిస్తున్న డైలీ వేజెస్ వర్కర్ల యొక్క న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి గత రెండు రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింప చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్)జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలోని సమ్మె శిబిరాన్ని మంగళవారం సందర్శించి సంఘీ భావాన్ని,మద్దతును తెలిపి,సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రం లోని అన్ని ఆశ్రమ పాఠశాలలలో గత 30 సంవత్సరాలుగా అరకొర జీతాలతో పని చేస్తూ గిరిజన విద్యార్థిని విద్యార్థులకు సకాలంలో అన్ని సేవలు అందిస్తూ, పాఠశాలలు సజావుగా నడవడానికి నిరంతరం సేవలు అందిస్తున్న డైలీ వేజెస్ వర్కర్లను ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ వారి వేతనాన్ని తగ్గించడం సరైనది కాదని,వెంటనే ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మారుస్తూ జారీ చేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకొని గతంలో మాదిరిగా వారికి ఇస్తున్న వేతనాలను చెల్లించాలని కోరారు. ప్రభుత్వానికి అందిస్తున్న సేవలకు గాను జీతాలను పెంచడం చూశాము,కానీ ఉన్న జీతాలను తగ్గించడం అనేది ఇప్పుడే చూస్తు న్నామని, ఇది వారిని నిరుత్సాహపరచ డమేనని, గతంలో ఎన్నడూ ఈ విధంగా చూడలేదని,రెగ్యులరైజ్ చేయమని డిమాండ్ చేస్తే ఈ విధంగా అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా మారుస్తూ జీతాలను తగ్గించడం సరైనది కాదని అన్నారు. వారికి ఇచ్చే జీతాలు కూడా సుమారు 6 నెలలుగా పెండింగ్లో ఉంటున్నా యని, తద్వారా వారికి వారి కుటుంబ పోషణ భారంగా మారుతున్నదని, ఆర్థికంగా వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న వర్కర్లందరిని డైలీ వేజెస్ వర్కర్లుగా గుర్తించి పాత వేతనాలను చెల్లించాలని,వారి సర్వీసును రెగ్యులరై చేసి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఏదో ఒక రోజు వారి యొక్క సర్వీసులు రెగ్యులరైజ్ అవుతాయనే ఆశతో ఇన్ని సంవత్సరా లుగా పనిచేస్తూ ఉంటే ఇప్పుడు వయసు మీద పడిన సమయంలో వారి సర్వీసును గుర్తించకుండా డైలీ వేజెస్ వర్కర్లను ఔట్సోర్సింగ్ వర్కర్లుగా మార్చడం న్యాయబద్ధమైనది కాదని అన్నారు. వర్కర్లు సమ్మెలో ఉండడంతో పాఠశాలల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,పాఠశాలల పరిశుభ్రత, సకాలంలో భోజనాలు అందించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే వర్కర్ల న్యాయమైన డిమాండ్లన్నింటినీ పరిష్కరించి వారి సమ్మెను విరివింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్ స్టాండ్ డ్రైవర్లు, ఓనర్లు

**మధిర, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** మధిర పట్టణంలో మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం వద్దనున్న కార్ స్టాండ్ ఓనర్లు, డ్రైవర్లు మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు షేక్ బాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్కపాల్గొని డ్రైవర్లకు, ఓనర్ లను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. 70 మంది కారు ఓనర్లు డ్రైవర్లు కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క కార్ స్టాండ్ పార్కింగ్ వద్ద యూనియన్ జెండాని ఆవిష్కరించారు వెంకటేశ్వరావు. సెల్వరాజ్ . సంగయా. నాగుల్ మీరా డ్రైవర్లు ఓనర్లు 70 మంది వరకు ఐ ఎన్ టి సి యూనియన్ లో చేరటం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహ రావు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ఎరుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, షేక్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ



**టేకులపల్లి, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** టేకులపల్లి మండలంలోని కొత్త తండా, ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ గ్రామ పంచాయతీ లలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మంగళ వారం పర్యటించారు. ఈ సందర్భంగా పంచాయతీలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలను కలిసి సమావేశం అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిం చుటకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యపరచాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బానోతు రామా నాయక్ , భూక్య పాపా నాయక్, చందర్, మాలోతు సురేందర్, గూగులోతు లక్ష్మానాయక్, కుమ్మరి కిరణ్ కుమార్, బోడ రమేష్, రామ్ కుమార్, బల్లెం సురేష్, బొడ్డు రాము,కొట్టే సురేష్ తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెదురు సాగుపై రైతులకు అవగాహన

**చంద్రుగొండ, సెప్టెంబర్ 16 (జనం సాక్షి):** తిప్పనపల్లి, పోకలగూడెం, బెండలపాడు గ్రామాలలో వెదురు మొక్కల పెంపకం గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది. రైతులు తమ వ్యవసాయ భూముల్లో 15 కుంటల నుంచి 1 ఎకరం వరకు వెదురు మొక్క లను సాగు చేయవచ్చని, ఈ పంట నుండి నాలుగ వ సంవత్సరానికే దిగుబడి రావడం ప్రారంభ మవుతుందని, 40 సంవత్సరాల పాటు రైతులకు స్థిర ఆదాయం లభించే అవకాశం ఉందని డీపీఎం సమ్మక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీయం బొమ్మ శ్రీనివాసరావు, రిసోర్స్ పర్సన్ అక్షయ్ రైతులకు శిక్షణ అందించారు. సిసిలు నగేష్, రాజేందర్, మల్సూర్, గ్రామ దీపికలు పాల్గొన్నారు.



## తెలంగాణా సాయుధ పోరాట యోధుల

# త్యాగాలు చిరస్మరణీయం

**మధిర, సెప్టెంబర్ 16 (జనంసాక్షి ):** నైజాం నిరంకుశ పాలన అంతం కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిగా కేంద్ర, రాష్ట్ర నయాదోపిడికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మధిర పట్టణంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధులు వాసిరెడ్డి వెంకటపతి స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నేతలు అమరవీరులకు నివాళు లర్పించారు. అనంతరం ఊట్ల కొండలరావు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్వాతంత్ర్య భారత చరిత్రలో అపూర్వమైన అధ్యాయం అని,జమీందారీ వ్యవస్థ కూల్చివేత కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన పోరాటయోధుల త్యాగాలు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు..కమ్యూనిస్టులు చేపట్టిన వీరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం సెప్టెంబర్ 17 అని పేర్కొన్నారు. సాయుధ పోరాట అమరులు ఆశించిన లక్ష్యాల సాధన దిశగా పోరాటాలు ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు,ఏనుగు గాంధీ,ఏనుగు వెంకటేశ్వరరావు,ఏం ఏ రహీం,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు,మంగళగిరి రామాంజనం,పంగా శేషగిరిరావు,కొండూరు నాగేశ్వరావు,జల్లా బ్రహ్మం, పరుచూరి రాము,అన్నవరపు సత్యనారాయణ ఊట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సభ్యులకు అన్ని ఫలాలను అందే విధంగా ప్రయత్నాలు చేస్తాం

## సెప్టెంబర్16 నాయి బ్రాహ్మణ దినోత్సవ సందర్బంగా జెండాను ఆవిష్కరించిన తోటపల్లి మాధవరావు గోరంట్ల వెంకన్న



**చర్ల సెప్టెంబర్ 16(జనంసాక్షి):** మండలంలోని మన కుల దైవం అయినా ధన్వంతరి స్వామి వారి ఆశీస్సులతో జండా పండుగను మన చర్ల మండల కమిటీ ఆధ్వర్యం లో జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి తోటపల్లి మాధవరావు జిల్లా ఉపాధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ కులస్తులు గవర్నమెంట్ నుండి మనకు రావలసిన అన్ని రకాల బెనిఫిట్ లను అందరికీ అందే విధంగా అందరం కలిసికట్టుగా పోరాటాలను చేయాలని కమిటీలో మాట్లాడడం జరిగింది ఇకనుండి సంఘ సభ్యులకు అన్ని ఫలాలను అందే విధంగా ప్రయత్నాలు చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు మండల నాయకులు చెప్పడం జరిగింది అందులో భాగంగా మన నాయి బ్రాహ్మణ సంఘ సభ్యుడు శ్రీ. శే. ఉద్దవోలు త్రినాధం అబ్బాయి ఉద్దవోలు రామ్మోహన్ వాజేడు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో గత 15 సంవత్సరాలనుండి ఉద్యోగం చేస్తున్నారు. వారి సేవలకు మెచ్చి డిపార్ట్మెంట్ అఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ వారు ఉత్తమ ఉపాధ్యాయ / ఉద్యోగి అవార్డు ఇచ్చారు. డిపార్ట్మెంట్ అఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ మంత్రి వర్యులు శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి మరియు తెలంగాణ ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ దాన కిషోర్ IAS చేతులు మీదుగా ఉత్తమ అవార్డు అందచెయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు మహిళా నాయకులు రామ్మోహన్ ని షాలువాతో ఎంతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఇది భావితరాల చదుకొనే పిల్లలు కి ఇది ఒక దిక్సూచిగా ఆదర్శం గా ఉంటుంది.

# విద్యాచందన స్ఫూర్తితో దివ్యాంగులకు సహాయం

## జోనేబోయిన అన్నపూర్ణ



**పెనుబల్లి, సెప్టెంబర్ 16(జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఆర్ డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాచందన స్ఫూర్తితో దివ్యాంగులకు తన వంతుగా సహాయం చేస్తున్నట్లు జోనెబోయిన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు అన్నపూర్ణ తెలిపారు,పెనుబల్లి మండల కేంద్రంలో భవన్న పాలెం గ్రామానికి చెందిన కుంచం వెంకట కృష్ణ 5 నెలల క్రితం మధిర రైల్వే స్టేషన్ లో ట్రైన్ ఎక్కుతూ కిందపడి తీవ్రగాయాలు అవ్వగా ఒక కాలును పూర్తిగా తొలగించారు, నడవలేని స్థితిలో ఉన్న తనకి జోనేబోయిన చారిటబుల్ ట్రస్ట్ నుండి 12 వేల రూపాయల విలువైన ట్రై సైకిల్ ను అన్నపూర్ణ మంగళవారం అందచేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1998 సంవత్సర కాలంలో తాను స్కూల్ కి వెళ్లలేక నడవలేని స్థితిలో ఇంట్లో ఉన్న సమయంలో అప్పటి పెనుబల్లి ఎంపిడిఓ గా ఉన్న విద్యా చందన స్కూల్ కి వెళ్లాలి అనే నా కోరికను గుర్తించి ట్రై సైకిల్ ను ఇప్పించారని, ఆమె ఇచ్చిన ట్రై సైకిల్ పై వెళ్లి డిగ్రీ వరకు పూర్తి చేసి ఉద్యోగం సంపాదించానని అన్నారు, నాలాగా ఇబ్బంది పడు తున్న పేద దివ్యాంగులకు చేయూ తను అందించాలని కోరికతో 10 మందికి ట్రై సైకిల్స్, 12 మందికి వీల్ చైర్స్ అందించినట్లు తెలిపారు, ట్రై సైకిల్ అందచేసిన కార్యక్రమంలో చెలికాని నీలాద్రి బాబు, చెక్కిలాల రమేష్, సూరా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 16( జనం సాక్షి) :** స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాల మరియు ఖమ్మం ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు.కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు రోడ్డు మీద నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను నివారించడం సాధ్యం అవుతుందన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ ఎస్.ఐ. రవి కుమార్, ఖమ్మం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు మీద ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటిస్తేనే ప్రాణ నష్టం తగ్గుతుందని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాలకు ముప్పు కలిగించడమే కాక చట్టపరమైన శిక్షలకు కూడా గురి చేస్తుంది అని తెలిపారు. విద్యార్థులకు రోడ్డు భద్రతా సూచనలు వివరించడమే కాకుండా ట్రాఫిక్ నియమాలను క్రమంగా పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రశ్నలు అడిగారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించడమే కాకుండా, కుటుంబ సభ్యులకు మరియు సమాజానికి కూడా అవగాహన కల్పించాలని, విద్యార్థులే మార్పుకు దారితీయగల శక్తి అని అన్నారు.

కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు మన నియమాల పట్ల నిర్లక్ష్యం వలననే ఎక్కువగా జరుగుతున్నాయని, చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని, విద్యార్థులు ఈ అవగాహనను తమ కుటుంబ సభ్యులకు మరియు సమాజానికి విస్తరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రోడ్డు భద్రతపై ప్లకార్డులు పట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 19న చలో గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా

## టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కిషోర్ సింగ్



**టేకులపల్లి, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయడంలో, ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల ఇతర సమస్యల పరిష్కారంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా సత్వరమే సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో ఈ నెల 19వ తేదీ శుక్రవారం రోజున మాసాబ్ ట్యాంక్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ ధర్నా కార్యక్రమంలో భారీ ఎత్తున హాజరుకావా లని టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్య కిషోర్ సింగ్ పిలుపునిచ్చారు.గత 3 నెలలుగా ప్రమోషన్ కౌన్సిలింగ్ నిర్వహించా లని, గత సం? నుండి అనేక ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కమీషనర్, సెక్రటరీ మంత్రులకు ప్రాతినిధ్యం చేసినప్పటికి స్పందన లేకపోవుటచే అనివార్యంగా పోరాటం చేయవల్సి వస్తోందని, ఇందుకు కమీషనర్ కార్యాలయమే కారణమని అభిప్రాయ పడుతున్నామన్నారు. అప్పటికి అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి ముందుకు రానిచో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని అందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బి మాన్సింగ్,డి హరికుమార్ లు ఉన్నారు.

# పిడుగు పాటుకు వేపచెట్టు తునాతునకలు



**పెనుబల్లి, సెప్టెంబర్ 16 (జనంసాక్షి)** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ఉరుములతో కూడిన పిడుగుపాటుకు వేపచెట్టు తు నాతునకలైంది, పెనుబల్లి తూర్పు బజారు ఎస్ సి కాలనీలో మధ్యాహ్నం పూట ఎటువంటి వాన చినుకు లేకుండా ఉరుములతో కూడిన పిడుగు వేప చెట్టుపై పడింది, పిడుగు తాకిడికి వేప చెట్టు కొమ్మలు విరిగిపోయి చిన్న చిన్న ముక్కలు పరిసర ప్రాంతంలో చల్లాచెదురుగా పడిపోయాయి,పిడుగుపాటు సమయంలో ఆ వేప చెట్టు ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

# సీజనల్ వ్యాధులపై వైద్య శిబిరం

**మధిర, సెప్టెంబర్ 16 (జనంసాక్షి):** మధిర మండలం పీహెచ్ సీ దెందుకూరు వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదికారిణి డాక్టర్ బానోత్ కళావతి భాయ్ ఆదేశాలు మేరకు జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటరమణ సూచనల మేరకు ప్రస్తుతం వర్షాలు విపరీతంగా కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాదులు ప్రభలకుండా ఖమ్మంపాడు ఎస్సి కాలనీ లో ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేసి ప్రజలకు చిరువ్యాదులకు చికిత్సచేసి తగిన మందులు పంపిణీ చేశారు.దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు పాటించాలి అని పారా మెడికల్ సిబ్బంది ప్రజలకు ఆరోగ్య సూత్రాలు బోధించి పరిసరాల పారిశుధ్యము పై సంపూర్ణముగా వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య, గ్రామ సెక్రటరీ వంశీ రాణి, ఏఎన్ఎమ్ లు భారతి, నాగమణి జీపీ సిబ్బంది సైధులు, ఆశా వర్కర్ నాగూర్ భి తదితరులు పాల్గొన్నారు.



# డైలీవేజ్ వర్కర్స్‌కు పాత పద్ధతిలోనే గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలి

## జి.ఒ 64 అమలు నిలిపివేయాలి: పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్,టిపిపి ప్రధాన కార్యదర్శి ప్రశాంత్




**టేకులపల్లి, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** గిరిజన ఆశ్రమ పాఠశాలలో, హాస్టల్లో పనిచేస్తున్న డైలీ యూస్ వర్కర్స్ కు పాత పద్ధతిలోనే గెజిట్ ప్రకారం జిల్లా కలెక్టర్ వేతనాలు చెల్లించాలని, జీవో 64 అమలను నిలిపివేయాలని పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కోయగూడెం ఆశ్రమ పాఠశాల వర్కర్లు చేస్తున్న రిలే దీక్ష 5వ రోజు చేరుకున్న సందర్భంగా శిబిరం వద్దకు వెళ్లి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కర్లకు ఇప్పుడు చెల్లిస్తున్న విదంగానే జిల్లా కలెక్టర్ కనీస వేతనాల సర్క్యులర్ (గెజిట్) ప్రకారం యధావిధిగా వేతనాలు చెల్లించాలి, గతంలో టి ఆర్ యస్ ప్రభుత్వం కాలంలో 2021 జూన్ 15న ఆర్థిక శాఖ విడుదల చేసిన జి.ఒ 64 ను అమలుచేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసారని,ఫలితంగా వర్కర్ల వేతనాలు తగ్గుతున్నాయని, జి.ఓ.64 నిలిపి వేయాలని వారు కోరారు. అదే విధంగా 212 జి.ఒ ను సవరించి 2014 నాటికి 5 సంవత్సరాల సర్వీస్ వున్న వారందరిని పర్మినెంట్ చేస్తూ,మిగిలిన వర్కర్లకి టైంస్కేల్ ఇవ్వాలి జీఓ నెం.64తో భారీగా వేతనాలు తగ్గిపోయి కార్మికుల జీవితాలు బారంగా మారాయన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం.64ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయటం వలన కార్మికుల వేతనాలు నెలకు రూ. 4 వేల నుండి 16 వేలవరకు తగ్గుతున్నాయి. ఈ పద్ధతి సరి కాదని,ఔట్సోర్సింగ్ విదానం రద్దు, పెండింగ్ వేతనాలు చెల్లించుటకు ట్రెజరీలకు తగు ఆదేశాలు ఇవ్వాలి, గత సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి,కొత్త మెనూ వల్ల పెరిగిన పనిభారానికి అనుకుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలి, పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికు లకు పూర్తి వేతనాలు చెల్లించాలి, మరణించిన కార్మికుల కుటుంబ సభ్యు లను డైలీవేజ్ వర్కర్లుగా నియమించాలి. విధ్యార్థులతో పాటు కార్మికులకు కూడా 2 జతల యూనిఫాం, ఐడి కార్డులు,12 నెలలకు వేతనాలు (దసరా సెలవులు, సంక్రాంతి, వేసవి సెలవెలకు కూడా) చెల్లించాలి,10 లక్షల ప్రమాద భీమా కల్పించాలి,రిటైర్మెంట్ బెన్ఫిట్ రూ. 5 లక్షలు ఇవ్వాలని,మట్టి ఖర్చులకు రూ.50 వేలు వేతనంతో కూడిన వారాంతపు సెలవులు అమలు చేయాలని కొరారు. వెంటనే ప్రభుత్వం వీరితో చర్చలు జరపా లని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు తోటకూరి సతీష్,భూక్య లక్ష్మణ్, మెంతెన కొండలరావు, కార్మికులు నాగులు, వెంకట్రాం,ఎర్రమ్మ,ధనలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు ఉన్నత స్థాయిలో ఎదగాలి

## భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి,సెప్టెంబర్ 16( జనంసాక్షి)**
భువనగిరి పట్టణ నికి చెందిన దయ్యాలా వినూత్న ను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు తైక్వాండో నేషనల్ లెవల్ సిల్వర్ మెడల్ మరియు రాష్ట్ర షూటింగ్ గోల్డ్ మేడల్ సందించిన వినూత్న ను శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారికి అండగా ఉంటా అని హామి ఇవ్వడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ యూనివర్సిటీని డిక్లర్ చెయ్యడం సంతోషం కరంఅని అన్నారు.రానున్న రోజులలో ఒలోంపిక్స్ క్రీడలు రాష్టం ఏర్పాటు చెయ్యాలి అని ముందు చూపుతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ దేవేందర్ తదితరులు పాల్గున్నారు.







## బ్రిలియంట్ పాఠశాల విద్యార్థి ప్రతిభని అభినందించిన ప్రిన్సిపాల్ నక్క కృష్ణయ్య

**భువనగిరి, సెప్టెంబర్16(జనంసాక్షి)**
భువనగిరి జిల్లా కేంద్రం బ్రిలియంట్ పాఠశాల విద్యార్థి యండి మిస్బా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఆలేరులో జరిగిన 35వ సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంట్లో మా యొక్క బ్రిలియంట్ పాఠశాల విద్యార్థి తన యొక్క అద్భుతమైన ప్రదర్శనను కనబరిచి ఈ నెల 25వ తారీఖు నుండి 28వ తారీఖు వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే కబడ్డీ టోర్నమెంట్కు ఎంపిక అయినందుకు మా కు చాలా గర్వంగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ నక్క కృష్ణయ్య గారు అభినందించారు ఈ కార్యక్రమంలో టి రాణి, వై మాధవి, ముంతాజ్ బేగం,అశోక్, దీపా, లక్ష్మీ,భానుప్రియ, మేఘన, సుష్మా, శిల్పా తదితర ఉపాధ్యాయులు అభినందించారు.



## చెప్పు, డప్పు వృత్తిదారులకు 6000 పెన్షన్ ఇవ్వాలి

కోదాడ, సెప్టెంబర్ 16( జనం సాక్షి):
చెప్పులు కుట్టుకొని డప్పులు కొట్టుకునే మాదిగలకు ప్రభుత్వం ఆరువేల రూపాయల పెన్షన్ ను మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు చింతాబాబు మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం హైదరాబాదులో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకత్వంతో మర్యాదపూర్వంగా కలిసి సమస్యలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో దళితులకు అందేలా చూడాలన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మంజూరు చేయాలని కోరారు. అనంతరం మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్రల శ్రీనివాస్ మాదిగ, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గస్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడల పోటీలకు ఏర్పాట్లు పూర్తి

### మండల విద్యాధికారి కే శ్రీనివాస్

**తిరుమలగిరి (సాగర్) సెప్టెంబర్ 16 (జనంసాక్షి):**
69వ నియోజకవర్గస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని తిరుమలగిరి (సాగర్ )మండల విద్యాధికారి కే శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025 – 2026 విద్యా సంవత్సరంలో నిర్వహించే నియోజకవర్గస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 18 , 19వ తేదీలలో నిర్వహిస్తున్నామని, దీనికోసం ఫిజికల్ డైరెక్టర్లు కోర్టులను సిద్ధం చేసి ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు, .పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని , క్రీడలలో ఉత్తమ నైపుణ్యం కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ నియోజకవర్గ సెక్రటరీ ఎం సత్యనారాయణ పీడీలు వెంకటరామిరెడ్డి, యుగంధర్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, మురళి ,లచ్చయ్య ,శ్రీనివాస్ రెడ్డి ,నారాయణరెడ్డి ,లావణ్య , గ్రామస్తులు శాగం పెద్దిరెడ్డి , నాగిరెడ్డి ,నరసింహారావు, గాలిబ్ సాహెబ్ తదితరు పాల్గొన్నారు.

## వెల్డింగ్ కార్మికులకు అండగా ఉంటాం

### కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, సెప్టెంబర్16(జనంసాక్షి)**
భువనగిరి ఇంజనిరింగ్ ప్యాబిరికేషన్ వర్క్స్ అసోసియేషన్ కార్మికులు ఈ రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా పాములపర్తి నరేంద్ర చారి మాట్లాడు తు భువనగిరి పట్టణం లొ 1000గజాల స్థలం ఇవ్వాలి అని తెలిపారు అందులో మేము అందరం ఒకే చోట పని చేసుంటాం అని తెలిపారు ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా యూనియన్ తరుపున ఎమ్మెల్యే కి శాల్వా తో సత్కరించారు..ఈ కార్యక్రమం లొ వనాల డేవిడ్ రాజ్, జహంగీర్ బాబా, మారబోయిన శంకర్, నర్సింహా,ఎండీ కదీర్, శ్రీనివాస్, రాము,సయ్యద్ ఇందాద్, పోరషోతం ఎండీ జబ్బార్ తదితరులు పాల్గున్నారు.

## పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనరల్ ఆసుపత్రిలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.గత ఐదు నెలలుగా వేతనాలు రావడం లేదన్నారు.పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.వేతనాలు రాకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.జేఏసీ నాయకులు అశోక్ కుమార్ ను వెంటనే విడుదల చేయాలని అన్నారు.సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామారావు, నర్సిరెడ్డి, నాగయ్య, సాగర్, విజయ్, సాయి, రమాకాంత్, క్రాంతి, సతీష్, అనిల్, నవీన్, సందీప్, జానకి రాములు, భరత్, వీరేష్ ,మధు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మంగళవారం సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సూర్యాపేట నియోజకవర్గ స్థాయి కబడ్డీ సెలక్షన్ కు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, ఎస్జీఎఫ్ సెక్రటరీ మందాడి కిరణ్, కె.వెంకటేశ్వర్లు,గడ్డం వెంకటేశ్వర్లు, అయితగోని శ్రీనివాస్, సైదులు, విశ్వజ్ఞచారి, యాదగిరి, ప్రమీల, సునీత,అరుణ, లింగాల రవి, రామ్మోహన్ చారి, మీసాల శ్రీనివాస్,నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన పీఎస్ఆర్ ట్రస్ట్

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనలతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి సేవా కార్యక్రమం చేపట్టింది. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు మరణించిన 13 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు దుఃఖంలో మునిగిన కుటుంబాలను పరామర్శిస్తూ.... వారికి అండగా నిలిచారు. ఆపద సమయంలో తోడుగా నిలిచిన ఈ సహాయం పట్ల బాధిత కుటుంబాలు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.నాయుడుపేట, టీచర్స్ కాలనీ, పెద్దతండా కాలనీ, కోట నారాయణపురం, వెంకటగిరి, గుదిమళ్ల, తెల్దారుపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, రెడ్డిపల్లి, చిన్నతండా తదితర గ్రామాలకు ఈ సాయం



అందింది. పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గదర్శకత్వంలో చేపడుతున్న ఈ సహాయక కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, అంబటి సుబ్బారావు, వెంపటి రవి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ భద్రకాళి, అజ్మీర అశోక్ నాయక్, కందుకూరి వెంకటనారాయణ, కిషోర్ నాయక్, హరి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మాతృశ్రీ డిగ్రీ కళాశాల విద్యార్థికి
# బంగారు పథకం
### ఎంజీ యూనివర్సిటీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అందజేత

**చౌటుప్పల్ సెప్టెంబర్ 16 (జనంసాక్షి)** మున్సిపల్ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని బొమ్మకంటి పూజ (బీకాం కంప్యూటర్స్) డిగ్రీ స్థాయిలో బంగారు పథకం సాధించారు. నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఈనెల 15వ తేదీన నిర్వహించిన స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో మంగళవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బంగారు పథకం సాధించిన బొమ్మకంటి పూజను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, ఆ లక్ష్య సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్య అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. మహేందర్ రెడ్డి అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలందరు ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలి : ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్

**మునగాల, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలని మండల పరషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాళ్ తెలిపారు. మంగళవారం పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి అధికారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి నుంచి వచ్చే నెల రెండవ తేదీ వరకు జరిగే ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబ కార్యక్రమాలు జరుగుతున్నా యని, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు తప్పకుండా ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ప్రజలు



ఇలాంటి కార్యక్రమాలలో భాగస్వామ్యం అయ్యేవిధంగా చూడాలలి అధికారులను సూచించారు. అంతేగాకుండా మహిళలకు నేత్ర పరీక్షలు, రక్తపోటు, రక్తంలో చక్కెర, దంత పరీక్షలు, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, రక్తహీనత పరీక్షలు, టీబి పరీక్ష, ఎనీమియాలాంటి వ్యాధులకు ప్రత్యేక నిపుణులతో సంప్రదింపులు జరిపి చికిత్స చేయించబడునని, ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయటం జరుగుతుందని మునగాల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రవీందర్, రేపాల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి. భాస్కర్ రాజు, అంగన్వాడీ సూపర్వైజర్లు సరిత, శ్రీలత, హెల్త్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

## పూర్తైన భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయ ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్

**మునగాల, సెప్టెంబర్ 16(జనంసాక్షి):** మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో శీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయంను రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రి యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతి రెడ్డి సహకారంతో సోమవారం ఎన్రోల్మెంట్ రిజిస్ట్రేషన్ ను పూర్తి చేశారని సామాజిక మాధ్యమాల్లో విడుదలైన ఓ సమాచారం. శాతవాహన కాలం నాటి తాడ్వాయి శీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయం శిథిలావస్థలో ఉన్నందున దేవాలయ పునర్నిర్మాణం చేపట్టేందుకు దేవదాయ శాఖ నుండి త్వరగా ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అదేవిధంగా ఇప్పటి వరకు తాడ్వాయి శీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి దేవాలయం దేవాదాయ శాఖలో ఎన్రోల్మెంట్ కాలేదని, కేవలం ఆలయ పూజారికి ధూప, దీప, నైవేద్యాల పేరుతో పూజారికి జీతాలు ఇస్తున్నారనేది సమాచారం. అతి త్వరలో దేవదాయ శాఖ అధికారి తాడ్వాయి గ్రామానికి వస్తున్నట్లు సమాచారం.



## జేయుహెచ్ జిల్లా అధ్యక్షుడిగా సయీాద్ అహ్మద్ ఖాస్మి ఏకగ్రీవం






**ఖమ్మం, సెప్టెంబర్ 16 (జనంసాక్షి) :** జమీయత్ ఉలేమా ఏ హింద్ (జేయూహెచ్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా మౌలానా మహమ్మద్ సయీాద్ అహ్మద్ ఖాస్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక అజీజే మిల్లత్ మసీదులో మంగళవారం ఎన్నిక జరిగింది. ఈ విధంగా జేయుహెచ్ జిల్లా అధ్యక్షుడిగా సయీాద్ అహ్మద్ ఖాస్మి ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి జేయుహచ్ ఎన్నికలు జరుగుతుంటాయి. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఎన్నికైన సయీాద్ అహ్మద్ ఖా స్మి 2025 నుండి 2027 వరకు పదవి బాధ్యతలు నిర్వహిస్తారు. మొన్నటివరకు ఖమ్మం జిల్లావ్యాప్తంగా జేయుహెచ్ సభ్యత్వాల నమోదు జరగగా 34 వేల మంది ఆఫ్లైన్ ద్వారా , 3 వేల మంది ఆన్ లైన్ ద్వారా సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు. జిల్లాలో మొత్తం 21 మండలాలకు చెందిన నాయకులు హాజరై ఎన్నికల ప్రక్రియలో పాల్గొని, ఎన్నికను ఏకగ్రీవం చేశారు.

జిల్లా అధ్యక్షుడుతో పాటు ఐదుగురిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మౌలానా షేక్, ముజాహిద్ ఇషాతి, ముఫ్తీ ఉమర్ ఫారూఖ్, ముఫ్తీ ఇమ్రాన్ ఖాన్ ఖాస్మి, ముఫ్తీ అబ్దుల్ రౌ ఫు ఖాన్ ఖాస్మి, మౌలానా ఆరిఫ్ ఎన్నికయ్యారు. వీరితో పాటు కార్యదర్శిగా హాఫిజ్ ఫజ్లుల్లా , కోశాధికారిగా మౌలానా సాబీర్ ఖాస్మిలు ఎన్నికయ్యారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రారంభమైన ఈ ఎన్నికలకు రాష్ట్ర నాయకులు మౌలానా అబ్దుల్ సత్తార్ ఖాస్మి (వరంగల్) పరిశీలకుడిగా వ్యవహరించగా ముఫ్తీ జలాలుద్దీన్ పర్యవేక్షించారు. మొత్తం ఈ ఎన్నిక ప్రక్రియ మౌలానా హిమాయత్తుల్లా అధ్యక్షతన జరిగింది. ఎన్నిక ముందు మౌలానా మహమ్మద్ సయీాద్ అహ్మద్ ఖాస్మి, ముఫ్తీ జలాలుద్దీన్ ప్రసంగించారు. జమియతులేమా హింద్ 1919లో ఆవిర్భవించి నాటి దేశ స్వాతంత్ర సమరంలో పాల్గొని అనంతరం ప్రజాస్వామ్య పరిరక్షణకు పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. విపత్తుల పరిస్థితులు నెలకొన్న సమయంలో రాజకీయాలకతీతంగా స్థాపితమైన తమ జేయుహెచ్ కుల, మత రాజకీయాలకతీతంగా వితరణ ఇతర సహాయ సహకారాలు అందజేస్తుందన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

**కారేపల్లి, సెప్టెంబర్16(జనంసాక్షి) :**

కారేపల్లి మండలం మాణిక్యారం హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు కోవెల లక్ష్మినర్సింహా ఆచార్యులు జిల్లా స్ధాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా కలెక్టర్ చేతుల మీదిగా అవార్డు అందుకున్నారు. అయనను మంగళవారం హెచ్ఎం కే.కిషన్ ఆధ్వర్యంలో మాణిక్యారంలో స్కూల్‌లో ఘనంగా సన్మానించారు. కోవెల లక్ష్మినర్సింహచార్యులు తెలుగు భోధనలో చూపిన వినూత్న ఒరవడి, అంకిత భావం మిగతా ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారని హెచ్ఎం కిషన్ అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.ఈర్యా గారు ,బి.నరసింహ గారు, పి.అప్పారావు గారు, ఎం.గురుమూర్తిగారు, కే.కృష్ణ రావు గారు, ఏ.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

ఈ నెల 19న చలో గిరిజన సంక్షేమ కమిషనరేట్ - టియస్‌యుటిఎఫ్



**కారేపల్లి, సెప్టెంబర్16(జనంసాక్షి) :**

గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ రాందాస్ విమర్శించారు. మంగళవారం కారేపల్లి లో జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలపై తాత్సర్యం చేస్తుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై మంత్రులకు, గిరిజన సంక్షేమ శాఖా కమీషనర్ కార్యాలయంలో విన్నవించినా ఎలాంటి స్పందన లేక పోవటం విచారకరమన్నారు. దీంతో పోరాటాలతోనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం అవుతాయని యూటీఎఫ్ బావిస్తుందన్నారు. దానిలో భాగంగా ఈనెల 19న గిరిజన సంక్షేమ శాఖ కమీషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్పటికి అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోతే ఆందోళనలు మరింత ఉదఅతం చేస్తామని అందుకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల కమిటీ సభ్యులు బానోత్ సూర్య, ఫణికుమార్, నాగలక్ష్మి, నాగేశ్వరరావు, రామారావు, శివకోటి, రామకఅష్ణ, సోమయ్య చారి, నరేంద్ర, సుజాత, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులు రెండు రోజులు బంద్

## బంద్ పోస్టర్ల ఆవిష్కరణ

చౌటుప్పల్ సెప్టెంబర్ 16(జనం సాక్షి )

మున్సిపల్ కేంద్రంలో ఫ్లెక్సీ అసోసియేషన్ ఓనర్స్ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా, మండల కేంద్రాలలో ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపులు రెండు రోజులు బంద్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఫ్లెక్సీ ఇండస్ట్రీపై ఫ్లెక్సీ మెటీరియల్, కలర్స్, ముడి సరుకులపై జీఎస్టీ విపరీతంగా పెంచిందని ఆరోపించారు. రవాణా ఖర్చులు, విద్యుత్ చార్జీలు కూడా విపరీతంగా పెరగడం, చేత ఫ్లెక్సీ ఇండస్ట్రీపై మోయలేని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రంగంపై ఆధారపడిన అనేక మందిపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఆదేశానుసారంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఫ్లెక్సీ ప్రింటింగ్ అసోసియేషన్, చౌటుప్పల మున్సిపల్ ఫ్లెక్స్ ప్రింటర్ ఓనర్స్ ఏకాభిప్రాయంతో ఈ నెల 17, 18తేదీలలో ఫ్లెక్సీ షాపులు బంద్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు సముద్రాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బత్తిని రఘు, గౌరవ సలహాదారులు గోశిక రాజేందర్, బత్తిని మహేష్ మరియు కార్యవర్గ సభ్యులు సుర్వి శంకర్, సూరేపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలో లోపించిన పారిశుధ్యం

❑ఉసిరికాయలపల్లి సమస్యలపై సీపీఐ(ఎం) సర్వే ❑ జాతరకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

**కారేపల్లి, సెప్టెంబర్16(జనంసాక్షి) :**

పల్లెలో పారిశుధ్యం లోపించిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) వైరా డివిజన్ సభ్యులు ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ అన్నారు. మంగళవారం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీలో సీపీఐ(ఎం) సర్వే నిర్వహించింది. బురద మయంగా మారిన అంతర్గత రహదారులతో అవస్ధలు పడుతున్నారని, సైడ్ డ్రైనేజీలు లేక రోడ్లపైనే నీళ్లు నిలిచి దోమలకు నిలయాలుగా మారాయన్నారు. దసరా వస్తున్న సందర్భంగా లక్షలాది మంది కోటమైసమ్మ జాతరకు వస్తారని, ఆ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టటానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారిచేయాలని, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, జాతరకు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని, కోటమైసమ్మ ఆర్చీ నుండి సీతారాంపురం వరకు రోడ్డు ఇరువైపుల తుప్పలు, చెట్లు తొలగించాలని కోరుతూ కార్యదర్శి బీ.నిరంజన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సర్వేకు బీఆర్ఎస్ గ్రామశాఖ సంఘీభావం ప్రకటించి సర్వేలో పాల్గన్నారు. ఈకార్యక్రమంలో దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, దాసరి సైదులు, పచ్చిపాల నరసయ్య, బానోత్ నాగేంద్రబాబు, టిఆర్ఎస్ నాయకులు





జాల సాంబ, బోడ వీరాలాల్, పఅథ్వి, బాలు తదితరులు పాల్గొన్నారు.

# 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్

**భువనగిరి, సెప్టెంబర్ 16(జనం సాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయము నందు పాత్రికేయ మిత్రులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమంలో ముఖ్య అతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ సెప్టెంబర్ 17 న జరగబోయే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఉద్దేశించి పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ ఆగస్టు 15 1947న భారతదేశ వానికి స్వాతంత్రం వచ్చిన దేశం నడిబొడ్డున ఉన్న తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నియంతత్వం రజాకార్ల ఆకృత్యాల మధ్య నలిగిపోయింది.నిజాం రాజ్యంలో వందేమాతరం అంటే శిక్షార్హం అయింది చెప్పుకుంటూ పోతే నిజాం ప్రభుత్వం లో తెలంగాణ ప్రజలు నరకం చూశారని తెలంగాణ రాష్ట్రం సహా మహారాష్ట్ర కర్ణాటకలోని పలు జిల్లాలతో కూడిన హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసేందుకు ససేమిరా అన్న నిజాం సొంత ఇస్లామిక్ దేశంగా ఉండాలని భావించాడు హైదరాబాదును కలిపే ప్రయత్నం చేశాడు నియంతృత్వాన్ని ఎదిరించిన ఇక్కడి ప్రజలు వీరత్వానికి ఆపరేషన్ పోలో పేరిట పోలీస్ ఆక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వం తోడవడంతో భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న లొంగి పోవడంతో తెలంగాణ స్వాతంత్రం లభించింది ఒక ప్రాంతానికి స్వేచ్ఛ స్వాతంత్రం లభించి న రోజు అంటే అది పెద్ద పండుగ రోజు కానీ తెలంగాణకు స్వాతంత్రం దక్కిన సెప్టెంబర్ 17 మాత్రం ఇక్కడ ఏ ప్రత్యేకత లేకుండా నేటి తరానికి తెలియకుండా తొక్కి పెట్టారు నాటి హైదరాబాద్ సంస్థానంలో భాగమైనటువంటి కర్ణాటక మహారాష్ట్రలో కలిసిన జిల్లాల్లో ఆయా ప్రభుత్వాలు అధికారికంగా విముక్తి దినోత్సవాలను నిర్వహిస్తున్నాయి అయితే



సంతుష్టీకరణ రాజకీయాలకు పెద్దపీట వేసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలకులు అధికారికంగా నిర్వహించేందుకు వెనుకడుగు వేశారు ఇక్కడి స్వాతంత్ర పోరాటం నిజాంను ఎదిరించిన యోధుల త్యాగాలు పోరాటాలు నేటి తరానికి తెలియాలన్నా వారిని సముచితంగా స్మరించుకోవాలి అన్న సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని 1998 సంవత్సరంలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర శాఖ నిర్ణయించడం జరిగింది. తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలని డిమాండ్ చేస్తూ నాటి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ విద్యాసాగర్ రావు నేతృత్వంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసింది 2014 సంవత్సరంలో స్వరాష్ట్రం సాధించిన తర్వాత సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహించుకోవచ్చు అని ప్రజలు ఆశించారు కానీ ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వంద వైఖరి వల్ల తెలంగాణ ప్రజల ఆశలు అడియాశలే అయ్యాయి ఉద్యమ కాలంలో 17 సెప్టెంబర్ అధికారికంగా ఎందుకు నిర్వహించారు అని నిలదీసిన కేసిఆర్ అధికారంలోకి రాగానే ఓవైసీలకు తలకి స్వరం మార్చారు రజకారుల వారసులైనటువంటి ఎంఐఎం కు భయపడి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, సీనియర్ నాయకులు పోతంశెట్టి రవీందర్, కర్నాటి ధనంజయ, దాసరి మల్లేశం ,పడమటి జగన్మోహన్ రెడ్డి,ఏలె చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, గూడూరు నర్రోతం రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కొప్పుల యాదిరెడ్డి, చందా మహేందర్ గుప్తా, జిల్లా కార్యదర్శి లు మేడి కొటేష్ , తడిసిన మల్ల రెడ్డి, మాయ దశరథ విజయ భాస్కర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, కార్యాలయ కార్యదర్శి మంగు నర్సింహ్మా రావు, మీడియా కన్వీనర్ ఆకుతోట రామ కృష్ణ, సుధాగాని ఉదయ్, భువనగిరి పట్టణ అధ్యక్షుడు , మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి, మేకల రవీందర్, రెడ్డి, డి ఎల్ ఎన్ గౌడ్, సుర్వి శ్రీనివాస, మాయదశరద, పట్నం కపిల్ తదితరులు పాల్గొన్నారు.




